రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవి కుమార్‌ యాదవ్‌

గచ్చిబౌలి: సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టాలని, ప్రతి బూత్‌లో 300 టార్గెట్‌గా సభ్యత్వ నమోదు చేయాలని పార్టీ కేడర్‌కు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంచార్జీ ఎం.రవి కుమార్‌ యాదవ్‌ సూచించారు. గురువారం మసీద్‌బండలోని పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్‌ రాఘవేంద్రరావు అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపట్టాలని, లక్షా నలభై వేల మంది సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. బూత్‌ స్థాయిలో నాయకులు సమన్వంతో పని చేసి సభ్యత్వ నమోదు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మణి భూషణ్‌, మహిపాల్‌ రెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సింగ్‌ యాదవ్‌, వసంత్‌ యాదవ్‌, రాజుశెట్టి,ఎల్లేష్‌, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై మురుగు ప్రవాహం



అమర్‌కోపరేటివ్‌ సొసైటీ వద్ద ప్రధాన రోడ్డుపై..



మాదాపూర్‌లోని దుర్గం చెరువు వద్ద ప్రధాన రోడ్డుపై మురుగునీరు

మాదాపూర్‌: ఐటీ ప్రాంతంగా పేరొంది, అంతర్జాతీయ సదస్సులకు నిలయంగా మారిన మాదాపూర్‌ రోడ్లన్నీ బురదమయంగా మారి అస్తవ్యస్తంగా మారాయి. నిత్యం ఐటీ ఉద్యోగులతో రద్దీగా ఉండే ప్రదేశం అయినప్పటికీ నిర్వహణ లోపం వల్ల మురుగునీరు రోడ్లపై పొంగిపొర్లుతోంది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం మురుగు రోడ్లపై ప్రవహించడం వల్ల రోడ్లన్నీ పచ్చగా మారి వాహనాలు జారుతున్నాయని దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. జనసాంద్రతకు సరిపడా డ్రైనేజి పైప్‌లైన్‌ వేయకపోవడం వల్లనే మురుగు ప్రవహిస్తుందన్నారు. గతంలో వేసిన పైప్‌లైన్‌లను ఇప్పటి వరకు మార్చలేదని తెలిపారు. రోడ్లపై మురుగు నిలిచిపోవడం వల్ల ఈగలు, దోమలు ప్రబలి విషజ్వరాల భారి నపడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గత వారం రోజుల నుంచి మురుగు ప్రవహిస్తుందని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మాదాపూర్‌లో రోజురోజుకూ నిర్మాణాల సంఖ్య పెరగడంతో జనాలు ఎక్కువగా నివసిస్తున్నారన్నారు. దానికి తగ్గట్టుగా అండర్‌గ్రౌండ్‌ డ్రైనేజిపైప్‌లైన్‌లను వేయాలని సీనియర్‌ సిటిజన్‌లు కోరారు. మాదాపూర్‌లోని అమర్‌ కొపరేటివ్‌ సొసైటీ, దుర్గం చెరువు ప్రాంతం, నెక్టార్‌ గార్డెన్‌ వద్ద మురుగునీరు రోడ్డుపై నిలిచి దుర్వాసన వెదజల్లుతుంది.

హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు



అశోక్‌ కుమార్‌ (ఫైల్‌)

మాదాపూర్‌: హత్య కేసులో నిందితుడికి కూకట్‌పల్లి కోర్టు గురువారం జీవిత ఖైదు విధించింది. పోలీసులు తెలిపిన మేరకు.. రాజస్థాన్‌ జోద్‌పూర్‌ జిల్లాకు చెందిన ప్రేమ్‌రామ్‌ (27) చెన్నైలో సబ్‌కాంట్రాక్టరుగా పనిచేస్తున్నాడు. చత్తీస్‌గడ్‌ బలరాంపూర్‌ జిల్లాకు చెందిన అశోక్‌కుమార్‌ (39)లేబర్‌గా పనిచేస్తున్నాడు. మాదాపూర్‌లోని సిద్దిఖ్‌నగర్‌లో నివాసముంటున్నాడు. వీరిద్దరికి పరిచయం ఏర్పడింది. అశోక్‌ తమ గ్రామం నుంచి ,ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువచ్చి వారి వద్ద నుంచి కొంత కమీషన్‌ తీసుకుని సబ్‌ కాంట్రక్టర్‌ ప్రేమ్‌రామ్‌ వద్ద పనిచేస్తున్నాడు. మాదాపూర్‌లో పనిని అప్పజెప్పగా పనులు పూర్తి చేసినప్పటికి ప్రేమ్‌రామ్‌ డబ్బు చెల్లించి కొంత బకాయిలను ఉంచాడు. విసిగిపోయిన అశోక్‌కుమార్‌ 2022 ఆగస్టు 3న కత్తితో పొడిచి హత్యచసి పరారయ్యాడు. నిందితుడిని అరెస్టుచేసి కోర్టులో హాజరు పరచగా జీవిత ఖైదు విధించింది.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్‌: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని పనిచేస్తుందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్‌ పథకం కింద 520 లబ్ధిదారులకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్లతో కలిసి చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌ పథకం ద్వారా డబ్బులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోందన్నారు. కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్‌, మంజులరఘునాథ్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్‌ దిలీప్‌, ఆర్‌ఐ రాంబాబు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు హెచ్‌సీయూ ప్రొఫెసర్లకు అవార్డు



డాక్టర్‌ మంజరి కిరణ్‌



డాక్టర్‌ శ్యామ్‌లాల్‌,

రాయదుర్గం: ఇద్దరు హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్శిటీ ఫ్యాకల్టీ ప్రతినిధులు ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. 'హర్‌ గోవింద్‌ ఖోరానా ఇన్నోవేటివ్‌ యంగ్‌ బయోటెక్నాలజిస్ట్‌ అవార్డును హెచ్‌సీయూ ప్రొఫెసర్‌ డాక్టర్‌ ఎం శ్యామ్‌లాల్‌, ప్రొఫెసర్‌ డాక్టర్‌ మంజరి కిరణ్‌లు ఈ అవార్డును అందుకున్నారు. యానిమల్‌ బయాలజీ విభాగం అసోసియేట్‌ ప్రొఫెసర్‌ డాక్టర్‌ ఎం శ్యామ్‌లాల్‌, హెచ్‌సీయూలోని స్కూల్‌ ఆఫ్‌ లైఫ్‌ సైన్సెస్‌లోని సిస్టమ్స్‌ అండ్‌ కంప్యూటేషనల్‌ బయాలజీ విభాగం అసిస్టెంట్‌ ప్రొఫెసర్‌ డాక్టర్‌ మంజరి కిరణ్‌లకు ఈ అవార్డు పొందారు.

ఫ్రెండ్లీ పోలీస్‌ వాలీబాల్‌ టోర్నమెంట్‌ ప్రారంభం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాదాపూర్‌ డీసీపీ డాక్టర్‌ వినీత్‌

చందానగర్‌ : యువతకు మత్తు పదార్థాలు, సైబర్‌ క్రైంపై అవగాహన కల్పించేందుకు వాలీబాల్‌ టోర్నమెంట్‌ నిర్వహిస్తున్నట్లు మాదాపూర్‌ డీసీపీ డాక్టర్‌ వినీత్‌ పేర్కొన్నారు. గురువారం చందానగర్‌ పీజేఆర్‌ స్టేడియంలో ఫ్రెండ్లీ పోలీస్‌ వాలీబాల్‌ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్‌ నిర్మూలనను ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. సైబరాబాద్‌ పరిధిలోని ప్రతి జోన్‌లో గెలుపొందిన టీంలకు గచ్చిబౌలి స్టేడియంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మియాపూర్‌ ఏసీపీ నర్సింహారావు, జాతీయ వాలీబాల్‌ క్రీడాకారుడు కృష్ణ కుమార్‌, తెలంగాణ వాలీబాల్‌ అసోసియేషన్‌ సభ్యులు జానీ పాల్గొన్నారు.

'మనూ'లో వర్క్‌షాప్‌



ప్రొఫెసర్‌ పంకజ్‌అరోరాను సన్మానిస్తున్న దృశ్యం

రాయదుర్గం: ఇంటిగ్రేటెడ్‌ టీచర్‌ ఎడ్యుకేషన్‌ ప్రోగ్రామ్‌(ఐటీఈపీ) రూపొందించిన పాఠ్యాంశాలు 'గేమ్‌చేంజర్‌'గా నిలిచాయని నేషనల్‌ కౌన్సిల్‌ ఫర్‌ టీచర్‌ ఎడ్యుకేషన్‌(ఎన్‌సీటీఈ) చైర్మన్‌ ప్రొఫెసర్‌ పంకజ్‌అరోరా అభివర్ణించారు. గురువారం గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్‌ జాతీయ ఉర్దూ విశ్వ విద్యాలయంలో ఐటీఈపీ, ఎన్‌ఎంఎంఎస్‌పీఎస్‌టీపై రెండు రోజుల నేషనల్‌ సెన్సిటైజేషన్‌ అండ్‌ ఓరియంటేషన్‌ వర్క్‌షాప్‌నకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడి మానవతా, సానుభూతి గుణాలు, కేవలం వారి డిగ్రీ కంటే హృదయాలలో శాశ్వత స్థానాన్ని సంపాదించు కుంటాయన్నారు. 'మనూ'వైస్‌చాన్స్‌లర్‌ ప్రొఫెసర్‌ సయ్యద్‌ ఐనుల్‌ హసన్‌ పాల్గొన్నారు.

రేపు జోనల్‌స్థాయి పోటీలకు ఎంపిక

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోనల్‌ స్థాయి క్రికెట్‌ పోటీలకు శనివారం కూకట్‌పల్లిలోని జెన్‌సీస్‌ స్కూల్‌ గ్రౌండ్‌లో విద్యార్థుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జోనల్‌స్థాయి క్రీడా కార్యదర్శి బి. యాదయ్య గురువారం తెలిపారు. కూకట్‌పల్లి, బాలానగర్‌ జోనల్‌ స్థాయి సెలక్షన్స్‌లో పాల్గొనేందుకు ప్రభుత్వ, ప్రైవేట్‌ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 14 సంవత్సరాల విభాగం, 9,10 తరగతి విద్యార్థులు అండర్‌ 17లో పాల్గొంటారన్నారు.

మ్యాథ్‌ ఇన్నోవేషన్‌ గాలా అవార్డులు ప్రదానం

రాయదుర్గం: హైదరాబాద్‌ నాలెడ్జి సిటీలోని టీహబ్‌లో గురువారం రాత్రి మ్యాథ్‌ ఇన్నోవేషన్‌ గాలా అవార్డులు–2024 ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విజేతలకు రాష్ట్ర ఐటీ శాఖా ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్‌ చేతుల మీదుగా అందించారు. ఈ విజేతలలో యంగెస్ట్‌ ఏఐ ఎంటర్‌ప్రెన్యూర్‌ అవార్డు విజేతగా సెట్‌వి స్టార్టప్‌ రూపకర్తలు వైభవ్‌, రామ్‌, రన్నరప్‌ విజేతలుగా రెండు స్టార్టప్‌లు నిలువగా అందులో సన్‌రైజ్‌మిత్ర స్టార్టప్‌ రూపకర్త సాయి కృష్ణచందా,కుప్పిస్మార్ట్‌ సొల్యూషన్స్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌ రూపకర్త అఖిల్‌కుప్పిరెడ్డి నిలిచారు.

వాతావరణ విధ్వంసాన్ని అరికట్టాలి

రాయదుర్గం: వాతావరణ విధ్వంసాన్ని ప్రపంచ దేశాలు అరికట్టేందుకు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్‌ హెల్త్‌ విశ్రాంత చీఫ్‌ ఇంజనీర్‌ కొండల్‌రావు సూచించారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్‌ స్టాఫ్‌కాలేజ్‌ ఆఫ్‌ ఇండియాలో సెంటర్‌ ఫర్‌ క్లైమేట్‌ చేంజ్‌ ఏర్పాటు చేసిన 'కాలుష్య రహిత వాతావరనం కోసం నూతన సదుపాయాల కల్పన' అనే అంశంపై గురువారం జరిగిన వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1757 నుంచే వాతావరణ విధ్వంసం మొదలయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత 200 ఏళ్ళ కాలంలో అధిక మొత్తం లో పారిశ్రామీకరణ, అడవుల నరికివేత, వాహనాల, నీటి కాలుష్యం పెరిగిపోయిందని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో మరింత భీకరంగా సంభవించే ముప్పు నుంచి అరికట్టడానికి వినూత్న సాంకేతిక విధానాలు అవసరమన్నారు. ఇన్‌స్టిట్యూషన్‌ ఆఫ్‌ ఇంజనీర్స్‌ కౌన్సిల్‌ మెంబర్‌ డాక్టర్‌ ఐఎస్‌ఎన్‌రాజు తదితరులు మాట్లాడారు.

గ్లోబల్‌ టెక్నాలజీ హబ్‌గా హైదరాబాద్‌




మాట్లాడుతున్న రాష్ట్ర ఐటీ శాఖా ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్‌

రాయదుర్గం: హైదరాబాద్‌ నగరం గ్లోబల్‌ టెక్నాలజీ హబ్‌గా ప్రస్తుతం ధృడంగా స్థిరపడిందని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్‌ పేర్కొన్నారు. హైదరాబాద్‌ నాలెడ్జి సిటీలోనిటీహబ్‌లో గురువారం రాత్రి మ్యాథ్‌ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్‌ గాలా–2024 అవార్డులతో ఏఐ,ఎంఎల్‌ నిపుణులను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్యానల్‌ డిస్కషన్‌ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 200కి పైగా గ్లోబల్‌ కెపాబిలిటీ సెంటర్లు(జీసీసీ), టెక్నాలజీ కెపాబిలిటీ సెంటర్లు(టీసీసీ)తో హైదరాబాద్‌ గ్లోబల్‌ టెక్నాలజీ హబ్‌గా మారడానికి దోహదం చేసిందన్నారు. మ్యాథ్‌ సీఈఓ రాహుల్‌పైత్‌ తదితరులు పాల్గొన్నారు.

విశ్వగురుగా భారత్‌

మిజోరాం గవర్నర్‌ కె హరిబాబు



పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మిజోరం గవర్నర్‌ హరిబాబు, రచయిత నాగతుమ్మల

రాయదుర్గం: భారతదేశాన్ని విశ్వగురువుగా పునఃస్థాపించడానికి ప్రయత్నం సాగుతోందని మిజోరాం గవర్నర్‌ కె హరిబాబు పేర్కొన్నారు. గురువారం రాత్రి ఖాజాగూడలోని ఓక్రిడ్జ్‌ అంతర్జాతీయ పాఠశాలలో ఓక్రిడ్జ్‌ స్కూల్‌ వ్యవస్థాపకుడు, సీఈఓ నాగతుమ్మల రచించిన 'షామీదాస్‌–ది మ్యాన్‌ హూ సాటుమారో' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలోని ముఖ్య లక్షణాలను ఆయన ఎత్తిచూపారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా పునర్నిర్మించడానికి అంతర్జాతీయ విద్యను ఉపయోగించుకోవాలని ఈ విధానాన్ని ప్రయత్నిస్తోందన్నారు. నూతన జాతీయ విద్యావిధానం–2020 భారతదేశంలోని విద్యను అంతర్జాతీయీకరిస్తే వికసిత్‌ భారత్‌కు దారితీస్తుందన్నారు. ప్రతిపాదిస్తోందని ఆయన గుర్తు చేశారు. భారతీయ విద్యారంగానికి షామీదాస్‌ చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఆయన జీవితం, కెరీర్‌ నిజంగా ఆదర్శప్రాయమైందన్నారు. అనంతరం షామీదాస్‌ 89వ జన్మదిన వేడుకలను కేక్‌ కట్‌ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం షామీదాస్‌, నాగతుమ్మల ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం

పటాన్‌చెరు టౌన్‌: నూతనంగా ప్రారంభించిన యంత్రంతో డ్రైనేజీ సమస్యల పరిష్కారం సులువు అవుతుందని కార్పొరేటర్‌ మెట్టు కుమార్‌ యాదవ్‌ అన్నారు. గురువారం పటాన్‌చెరు డివిజన్‌లో డ్రైనేజీ క్లీనింగ్‌ కోసం జీహెచ్‌ఎంసీ ప్రవేశపెట్టిన నూతన సెల్టాన్‌ ఆఫ్‌ బకెట్‌ క్లీనర్‌ నూతన యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డ్రైనేజీ నాలా సమస్యలు పరిష్కరించేందుకు ఈ యంత్రం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం శాంతినగర్‌ కాలనీ లో మిషన్‌ ద్వారా డ్రైనేజీ పనులను చేయించి, మిషన్‌ పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

పటాన్‌చెరు టౌన్‌: కాంగ్రెస్‌ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం నాయకులు అన్నారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్‌ పార్టీ రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చింది కానీ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక షరతులు పెట్టి ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు. మాఫీ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో నాయకులు జార్జ్‌, శ్రీనివాస్‌ రెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

కూకట్‌పల్లి: అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జోనల్‌ కమిషనర్‌ అపూర్వ చౌహాన్‌తో కలిసి గురువారం వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాల్లో రంగధాముని చెరువు వద్ద 7 క్రేనులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎలక్ట్రిసిటీ వారు ఎటువంటి ఆటంకాలు లేకుండా లైటింగ్‌ ఏర్పాటు చేయాలని కోరారు. నిమజ్జన సమయంలో వాహనాల పార్కింగ్‌ కోసం ప్రైవేట్‌ స్థల యజమానులతో మాట్లాడి పార్కింగ్‌కు స్థలాన్ని ఇప్పించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శానిటేషన్‌ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి రోజు శానిటేషన్‌పై పర్యవేక్షణ చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. సమావేశంలో కార్పొరేటర్‌లు సబిహా బేగం, మహేందర్‌, అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌ సిగ్నల్‌ ఏర్పాటు అభినందనీయం



ట్రాఫిక్‌ సిగ్నల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్‌ రోజాదేవి తదితరులు

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్‌ కాలనీలో సెక్యూరిటీ కమిటీ ఆధ్వర్యంలో రూ.10 లక్షల వ్యయంతో ట్రాఫిక్‌ సిగ్నల్స్‌ వ్యవస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం కార్పొరేటర్‌ మాధవరం రోజాదేవితో కలిసి ప్రధాన కూడలిలో ట్రాఫిక్‌ సిగ్నల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌ మాధవరం రంగారావు, వివేకానంద నగర్‌ సెక్యూరిటీ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, దేవినేని శివరాం ప్రసాద్‌, నారాయణ రెడ్డి, సత్యనారాయణ, వేణుబాబు, నాయినేని చంద్రకాంత్‌ రావు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌, ఎర్రగుడ్ల శ్రీనివాస్‌ యాదవ్‌, రాంచందర్‌, దుర్గ ప్రసాద్‌, శివరాం ప్రసాద్‌, శివ పాల్గొన్నారు.

స్వయం ఉపాధి హర్షణీయం



పటాన్‌చెరు: ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షణీయం అని కాంగ్రెస్‌ నేత నీలం మధు ముది రాజ్‌ అన్నారు. గురువారం పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామానికి చెందిన ఎస్‌ఎంఆర్‌ యువసేన సభ్యులు సత్యనారాయణ ఏర్పాటు చేసిన టీ టైం షాప్‌ ను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్ల పై తాము నిలబడటంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.కార్యక్రమంలో భూపాల్‌ రెడ్డి, సంజీవరెడ్డి, నరేశ్‌ రెడ్డి, లక్ష్మణ్‌, యాదయ్య గౌడ్‌, నాగరాజు, ముత్యాలు, నాగభూషణం, లక్ష్మణ్‌, బాబు, విఘ్నేశ్‌కుమార్‌, శ్రీనివాస్‌ ఎస్‌ఎంఆర్‌ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షించండి

● మేయర్‌ గద్వాల విజయలక్ష్మీ



శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో కోనేర్లను పరిశీలిస్తున్న మేయర్‌ గద్వాల విజయలక్ష్మీ

శేరిలింగంపల్లి/చందానగర్‌/రాయదుర్గం/మియాపూర్‌: గణేష్‌ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని నగర మేయర్‌ గద్వాల విజయలక్ష్మీ అధికారులకు ఆదేశించారు. గురువారం మేయర్‌ శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలోని పలు ప్రాంతాలలో పర్యటించి శానిటేషన్‌ పరిస్థితిని, రోడ్ల స్థితిగతులను, చెరువులను తనిఖీ చేసి ఆయా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మల్కంచెరువు, గోపిచెరువు, నల్లగండ్ల చెరువు, రాయసముద్రం, సాకి చెరువు, గంగారం చెరువు, గౌతమ్‌బేబీపాండ్‌, కడియంకుంట, దుర్గం చెరువులు, గణేష్‌ నిమజ్జన కోనేర్లను, రహదారులను అధికారులు, కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గణేష్‌ ఉత్సవాల ఆరంభం నుంచి నిమజ్జనం రోజు వరకు పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయి పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేయాలని శానిటేషన్‌ అధికారులను సూచించారు.

గణేష్‌ నిమజ్జన కోనేర్లను సిద్ధం చేయాలి

గణేష్‌ నిమజ్జనానికి కోనేర్లను ఇప్పటి నుంచే సిద్ధం చేసి ఉంచాలని మేయర్‌ విజయలక్ష్మీ ఆదేశించారు. అంతేకాకుండా సాకి చెరువు వద్దగల బేబీపాండ్‌ను గణేష్‌ నిమజ్జనం వరకు సిద్ధం చేయాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా విగ్రహాల ర్యాలీ కొనసాగే రోడ్లు బాగుండేలా చేయాలని, రోడ్లపై పాట్‌ హోల్స్‌ లేకుండా వెంటనే పూడ్చాలని ఆదేశించారు.

చెరువులకు సెక్యూరిటీ గార్డ్‌ను ఏర్పాటు చేయాలి

చెరువుల సంరక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని కోరారు. గంగారం చెరువు చుట్టూరా ఉండే నివాసిత ప్రాంతాలలో నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ శాఖ అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు నివేదికను మేయర్‌ కార్యాలయానికి పంపాలని సూచించారు. ఆయా ఏరియా కార్పొరేటర్లు సూచించిన అంశాలపై జోనల్‌ కమిషనర్‌ ఉపేందర్‌రెడ్డిని ఫోకస్‌ పెట్టాలని ఆదేశించారు.

దోమల నివారణకు అన్ని చర్యలు చేపట్టాలి

అన్ని ప్రాంతాలలో దోమల నివారణకు ఎంటమాలజీ విభాగం అన్ని చర్యలు చేపట్టాలని మేయర్‌ ఆదేశించారు. గంగారం చెరువు చుట్టూ నివాసం ఉండే ప్రాంతాలలో డెంగీ కేసులు గుర్తించామని, నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ శాఖ అధికారులకు ఆమె ఆదేశించారు. ఎప్పటికప్పుడు మేయర్‌ కార్యాలయానికి నివేదికలను పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్‌ కమిషనర్‌ ఉపేందర్‌రెడ్డి, శానిటేషన్‌, లేక్స్‌, ఇంజనీరింగ్‌, తదితర విభాగా అధికారులు, కార్పొరేటర్లు గంగాధర్‌రెడ్డి, రాగం నాగేందర్‌ యాదవ్‌, పుష్పనగేష్‌యాదవ్‌, మంజులారఘునాథ్‌రెడ్డి, జగదీశ్వర్‌గౌడ్‌, హమీద్‌పటేల్‌ పాల్గొన్నారు.

ఆక్రమణలపై హైడ్రా కమిషనర్‌కు వినతి



హైడ్రా కమిషనర్‌ రంగనాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి: నియోజకవర్గం పరిధిలో కనుమరుగవుతున్న చెరువులు, నాలాలను పరిరక్షించేందుకు హైడ్రా కమిషనర్‌ రంగనాథ్‌కు టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలనలో స్థానిక ప్రజాప్రతినిధుల అండతో నియోజకవర్గంలో అక్రమ కట్టడాలకు అడ్డూ, అదుపు లేకుండా పోయిందన్నారు. ఆ ఆక్రమణల్లో భీమునికుంట, కాముని చెరువు, రంగధాముని కుంట, సున్నం చెరువు, పరికి చెరువు, నల్ల చెరువు, మైసమ్మ చెరువు, ముళ్లకత్వ చెరువులు కూడా ఉన్నాయని వివరించారు. కైత్లాపూర్‌ కుంట, ఖాజా కుంట, కూకట్‌పల్లిలో నాలాల సంఖ్య, బాలానగర్‌లో 150 అడుగులు ఉన్న నాలాని పూడ్చి 40 అడుగులు చేశారని ఆరోపించారు. బోయిన్‌పల్లి వద్ద బోయిన్‌ చెరువులు, నాలాలన్నీ ఆక్రమణలకు గురయ్యాయని, మైసమ్మ చెరువు, రంగనాయకి చెరువు సుందరీకరణ పేరుతో కబ్జా చేశారన్నారు. కూకట్‌పల్లి పరిధిలోని చెరువులను పరిశీలించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కోరారు. అదే విధంగా ఆ సమయంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ రంగనాథ్‌ని కోరినట్లు తెలిపారు.